విషయము నెం. :- 101          రి.క.నెం.2431/90/జి1

విషయము:- సర్వే నెంబరు 40/3 గాజువాకలో వాణిజ్య సముదాయం ఆమోదం కొరకు జోనల్ డెవలప్‌మెంటు ప్లానులో 40 అడుగుల రోడ్డును తీసివేయుట గూర్చి.

..

శ్రీ డి.ఆర్.కె.రాజు గారు జోనల్ డెవలప్‌మెంటు ప్లానులో ప్రతిపాదించిన 40 అడుగుల రోడ్డును తీసివేయుమని కోరుతూ మరియు సర్వే నెంబరు 40/3 గాజువాక వాణిజ్య సముదాయం నిర్మించుటకు ఆమోదము చేయవలసినదిగా నగరాభివృద్ధి సంస్థను కోరియున్నారు.

జోనల్ డెవలప్‌మెంటు ప్లానులో ప్రతిపాదించిన 40 అడుగుల రోడ్డును తీసివేయుమని కోరుతూ కమీషనరు, గాజువాక మున్సిపాలిటీ వారు వారి యొక్క టెక్నికల్ అభిప్రాయములను కూడా నగరాభివృద్ధి సంస్థకు పంపి యున్నారు. ఏలననగా రహదార్ల మూలంగానూ మరియు ప్రతిపాదించిన 40 అడుగుల రోడ్డులో నిర్మితమైన కట్టడములుచేతనూ 40 అడుగుల రోడ్డు మినహాయింపు తగునని కమీషనరు, గాజువాక మున్సిపాలిటీ వారు తెలిపి ఉన్నారు.

ఈ విషయమును కూలంకుషంగా పరిశీలించి కనుగొనినదేమనగా జి.ఎన్.టి.రోడ్డునకు దక్షిణము దిక్కుగా 28 అడుగుల నుండి 30 అడుగుల వెడల్పుగల రోడ్డు కలదు. ఈ రోడ్డున కిరువైపుల వాణిజ్య సముదాయమైన షాపులు, చిన్న చిన్న పరిశ్రమలు నెలకొని యున్నవి.

గాజువాక జెడ్.డి.పి. ప్రకారం ఈ ప్రతిపాదించిన 40 అడుగుల రోడ్డు శ్రీ డి.ఆర్.కె.రాజు గారి స్థలం గుండా వెళుతూ ప్రస్తుతం నెలకొనియున్న 30 అడుగుల రోడ్డునకు కలుస్తున్నది. ప్రస్తుతం నెలకొనియున్న 30 అడుగుల రోడ్డునకు నిర్మాణములను దృష్టిలో నుంచుకొని మరియు ప్రతిపాదించిన 40 అడుగుల రోడ్డునకు మధ్య దూరం 75 అడుగులు మాత్రం. మరియు ప్రస్తుత నిర్మాణములు దృష్టిలో ఉంచుకొని ప్రతిపాదించిన 40 అడుగుల రోడ్డు వేయుటకు అవకాశము లేదు.

మరియు అచట సుధా హోటలునకు పడమర దిక్కుగా 33 అడుగులరోడ్డు కూడా నెలకొని యున్నది. ఈ రోడ్డును గాజువాక పంచాయితీ వారిచే వేయబడినది. ఇదివరలో అచట నెలకొనియున్న గెడ్డను కూడా పంచాయితీ వారిచే రెగ్యులరైజ్ చేయబడినది.

రెండు రహదార్లు ఇచట ఉండుటచే (అనగా 30 అడుగుల మరియు 33 అడుగుల వెడల్పుగల రోడ్లు) 247 అడుగుల దూరంలో మరియొక రోడ్డు వేయుట (అనగా ప్రతిపాదించిన 40 అడుగుల వెడల్పుగల జోనల్ డెవలప్‌మెంటు ప్లాను రోడ్డు) అవసరము లేదు.

అచ్చట నెలకొనియున్న నిర్వాసితులను దృష్టిలో నుంచుకొని ప్రతిపాదించిన 40 అడుగుల రోడ్డు వేయుటకు వీలు కలుగదు.

పై నుదహరించిన కారణాలను దృష్టిలో నుంచుకొని ప్రతిపాదించిన 40 అడుగుల రోడ్డును గాజువాక జోనల్ డెవలప్ మెంటు ప్లానులో తీసివేయుటకు ప్రతిపాదించడమైనది.

ఈ విషయమును నగరాభివృద్ధి సంస్థ ఆమోదము కొరకు కమిటీ ముందు వుంచడమైనది.